

వర్షంతో ఉపసమనం



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గత నాలుగు రోజులుగా ఎండ వేడి, ఉక్కపోతతో అల్లాడిన చిత్తూరు జిల్లా వాసులకు శనివారం కురిసిన వర్షం కాస్త ఉపశమనం కల్పించింది. శనివారం చిత్తూరులో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడితో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో వర్షంతో వాతావరణం చల్లబడిందని నగరవాసులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే బంగారుపాళ్యం మండలంలోనూ శనివారం సాయంత్రం తేలికపాటి చిరుజల్లులు పడటంతో చల్లటి వాతారణం నెలకొంది. సాయంత్రం పడిన వర్షానికి సంతలో వ్యాపారులు కాస్త ఇబ్బంది పడ్డారు.

ఎవరి ధీమా వారిదే..!

గెలుపోటములపై అధికార, ప్రతిపక్షం ఉత్కంఠ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 సార్వత్రిక ఎన్నికలు అధికార, ప్రతిపక్షం సవాల్‌గా తీసుకున్నాయి. అనూహ్యంగా పెరిగిన ఓటింగ్ శాతం తమకే అనుకూలం అంటూ అధికార వైఎస్సార్‌సీపీ, పతిపక్ష ఎన్‌డిఏ కూటమిలు జబ్బలు చర్చుకుంటున్నాయి.. కౌంటింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఈ అంచనాలు తారుమారు అయ్యేలా ఉందన్న ఉత్కంఠ లేకపోలేదు.. ఈవిఎం బాక్సుల్లో దాగి ఉన్న నేతల భవిత్యం నాలుగో తేదీ బహిర్గతం కానుంది.





చిత్తూరు జిల్లా విషయానికి వస్తే జిల్లాలో కుప్పంలో చంద్రబాబు, పుంగనూరులో పెద్దిరెడ్డి గెలుపు అందరూ ఊహిస్తున్నందే.. చిత్తూరు అసెంబ్లీ స్థానం అధికార, ప్రతిపక్షం ఎట్టిపరిస్థితుల్లో గెలిచి తీరాలని అధికార పార్టీ నుండీ పోటీ చేసిన ఎంసి విజయానందరెడ్డి నియోజవర్గంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించి పార్టీ అధిష్టానాన్ని మెపించి టికెట్ సాధించారు. తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన గురజాల జగన్మోహన్ ఎన్నికలకు ఏడాది ముందు తెరమీదకు వచ్చి టికెట్ సాధించడంతో పాటు అధికార పార్టి అభ్యర్థి ధీటైన అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. గెలుపు ఓటములు అటుంచితే చిత్తూరు అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య బిగ్‌ఫైట్ నడిచింది.

ఆశలన్నీ పోస్టల్ బ్యాలెట్‌పైనే..

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయల పోస్టల్ బ్యాలెట్ దాదాపు 80శాతం ప్రతిపక్ష కూటమి తెలుగుదేశం, బిజేపి, జనసేన కూటమికి ఓట్లు పడ్డాయని ఇది అధికార పార్టీకి వ్యతిరేకతకు నిదర్శనమంటూ విజయం తమదేనని తెలుగుదేశం ధీమావ్యక్తం చేస్తోంది. పెరిగిన ఓట్లు శాతం రాష్ట్రప్రభుత్వం సంక్షేమం మరోమారు కొనసాగించేలా ఓటరు ఇచ్చిన తీర్పు అంటూ అధికార వైసిపి విజయంపై ఆశలు పెట్టుకుంది. రూరల్ ఓటర్లు తమ పార్టీకి అనుకూలంగా ఓట్లు వేశారంటూ తమపార్టీ విజయం ఖాయమంటోంది. 1983 తెలుగుదేశం ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో తొమ్మిది పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. మూడుసార్లు తెలుగుదేశం పార్టీ చిత్తూరు నియోజకవర్గంలో విజయం సాధించింది. నాలుగుసార్లు కాంగ్రెస్, ఒకసారి స్వాతంత్ర అభ్యర్థి, గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయం సాధించారు.

1983లో టిడిపి నుంచి ఝాన్సీలక్ష్మీ బాయ్ విజయం సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో గోపీనాథ్ గెలుపొందారు. 1989, 94, 99 వరుసగా సీకే.బాబు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఏఎస్.మనోహార్ విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో సీకె.బాబు కాంగ్రెస్ పార్టీ నుంచి చిత్తూరు ఎంఎల్‌ఏగా విజయం సాధిచారు. 2014 ఎన్నికల్లో డీకే సత్యప్రభ టిడిపి నుండీ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జంగాపల్లి శ్రీనివాసులు వైసిపి నుండీ విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. మాజీ ఎంఎల్‌ఏలు సీకే బాబు, ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కఠారి హేమలత, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్ విజయం కోసం పనిచేశారు. వైసిపి నుండీ పోటీ చేసిన ఎంసీ విజయానందరెడ్డి వైసిపి శ్రేణులతో నియోజవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు చిత్తూరు నియోజకవర్గంలోని చిత్తూరు అర్బన్, రూరల్, గుడిపాల మండలాల్లో అధికార పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో తన విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. అధికార వైసిపి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల నుండీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండీ పోటీ చేసిన అభ్యర్థులు గెలుపు తమదంటే తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో సమర్థవంతమైన భద్రత

జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 4వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలోని చిత్తూరు సబ్ డివిజన్ పోలీసులతో పోలీస్ గెస్ట్ హౌస్‌లోగల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. అనంతరం పలమనేరు, కుప్పం, నగరి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విఎన్. మణికంఠ చందోలు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ వారి పరిధిలో గల రౌడీషీటర్ల సమీక్ష చేయాలని, వారి ప్రస్తుత ప్రదేశాలు, ఇటీవల తెరిచిన రౌడీ షీట్లు, కౌన్సిలింగ్ స్థితిని అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ రోజున ఎటువంటి అలజడులు లేకుండా చూడాలని తెలిపారు. వారు తమ క్రిమినల్ కార్యకలాపాలను మానుకొని, మంచి జీవితం గడిపే విధంగా కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. కౌంటింగ్ రోజుకు పూర్తి సన్నద్ధతలో ఉండాలని తెలిపారు. ఉల్లంఘనలు, విభిన్న రౌడీ షీటర్లపై ఇంకా పెండింగ్‌లో ఉన్న అరెస్టులు, కేసులు కూడా పర్యవేక్షించాలని వాటిపై తీసుకున్న చర్యల గురించి రేపటిలోపు నివేదిక అందించాలని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మాంగర్స్ జాబితాను సేకరించి వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సమస్యాత్మక ప్రదేశాలలో అవసరమైతే పికెట్లు ఏర్పాటు చేయాలని, అదనపు బలగాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రూట్ మ్యాప్స్‌ను భద్రతా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే అవాంచనీయ ఘటనల సమయంలో ఉపయోగంగా ఉంటుందన్నారు. ముఖ్యనేతల ఇళ్ళు, పార్టీ కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, ఇవి 24/7 పర్యవేక్షణలో ఉండేలా సరిపడ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. అలాగే అల్లర్ల నియంత్రణ కోసం అవసరమైన అన్ని పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని, రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్, ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, నిర్దిష్ట లక్ష్యాలను దష్టిలో ఉంచుకొని కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాలన్నారు. ప్రతి ప్రాంతం, ఇళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి, సాయుధ బలగాల సహకారంతో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారిని విచారించాలని, సరైనపత్రాలు లేని వస్తువులను గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే చర్యలు తీసుకోవడం కోసం ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు బలగాలను వినియోగించుకోవాలి. పటిష్టమైన నియమ నిబంధనలు పాటిస్తూ, ప్రజల హక్కులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో శాంతిభద్రతల ఏర్పాట్ల కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలని, ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించే సమయంలో ప్రజలతో సాన్నిహిత్యం పెంచి, వారి సమస్యలను వినడం, పరిష్కరించడం ప్రధాన కర్తవ్యమని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా, ట్రైనింగ్ డీఎస్పీ పావన్ కుమార్, సబ్ డివిజన్ డీఎస్పీలు, ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ చందోలు

'ఆటా' మహాసభలకు ద్రావిడ అధ్యాపకులు

ప్రజాశక్తి- గుడుపల్లి



అమెరికాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన అట్లాంటా తెలుగు అసోసియేషన్ కన్వెన్షన్ అండ్ యూత్ కాన్ఫరెన్స్ 18వ మహాసభలకు ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ఆహ్వానం అందింది. ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ వేలం పళని, ప్రచురణల విభాగం పూర్వాధ్యక్షులు డాక్టర్ డి.ఉదయ కుమారిని అతిథులుగా ఆహ్వానిస్తూ అట్లాంటా తెలుగు అసోసియేషన్ ఆహ్వానాలు పంపింది. ఈనెల 7 నుండి 9 వ తేదీ వరకు అట్లాంటాలోని జార్జియా వరల్డ్ కాన్ఫరెన్స్ సెంటర్ వేదికగా జరగనున్న మహాసభలలో వీరు పాల్గొని తెలుగు సంస్కతిపై ప్రసంగిస్తారు. అమెరికా 'ఆటా' మహాసభలకు ద్రావిడ వర్సిటీ అధ్యాపకులు పాల్గొనడం పట్ల వర్సిటీ వీసీ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి, బోధన భోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌ను జాగ్రత్తగా పరిశీలించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఆర్ఓ, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్స్ స్ట్రాంగ్ రూమ్స్‌ను ఓపెన్ చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో డిఆర్ఓ బి.పుల్లయ్య, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, ఆర్ఓలు, ఏఆర్ఓలతో కలసి 4న ఎస్‌వి సెట్‌లో 25 చిత్తూరు (ఎస్‌సి) పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఇటిపిబిఎంఎస్ ఓట్లు లెక్కింపుపై టేబుల్స్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు సూపర్ వైజర్లు ఆధికారులు సిబ్బందికి నిర్వహించిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల 4న ఎస్‌వి సెట్‌లో 25 చిత్తూరు (ఎస్‌సి) పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్స్ ఓట్లు లెక్కింపు ప్రక్రియలో భాగంగా స్ట్రాంగ్ రూమ్స్, సీలింగ్ రూమ్స్ దగ్గర ఉన్న ఇంఛార్జులు, కౌంటింగ్ కేంద్రాలకు పంపించే ముందు కౌంటింగ్ అయిన తర్వాత సీలింగ్ రూమ్స్‌లో భద్రపరిచేటప్పుడు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత వారి నుండి సంతకాలు తీసుకోవాలని స్ట్రాంగ్, సిల్లింగ్ రూమ్స్ ఇంచార్జ్‌లను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్స్ స్కనింగ్, 13 సి, 13 బిని ఏఆర్ఓ కౌంటింగ్ టేబుల్స్ సూపర్ వైజర్లు జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదైనా సందేహం ఉంటే ఆర్ఓ దష్టికి తీసుకెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపుకు 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్స్ 25 ఓట్లు చొప్పున కట్టలు కట్టాలని ప్రతి టేబుల్‌కు 500 ఓట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదివారం మధ్యాహ్నం కల్లా పార్లమెంట్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు హాల్‌లో కంప్యూటర్లు, నెట్ కనెక్షన్లు, స్టేషనరీ సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ఓలు, ఏఆర్ఓలు, సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు సూపర్‌వైజర్లు ఆధికారులు సిబ్బంది అందరు 3న ఉదయం 11 గంటలకు ఎస్‌వి సెట్‌లో హాజరుకావాలని, కౌంటింగ్‌కు విధులు కేటాయించిన అధికారులు సిబ్బంది ఐడి కార్డులు తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. 4వ తేదీ ఎవరికీ కూడా సెల్ ఫోన్స్ కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతిలేదని, ఎస్‌వి సెట్ గేట్ వద్ద సెల్‌ఫోన్స్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవ్వరికి కేటాయించిన విధులను చిన్న పొరపాట్ల జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు సిబ్బందిని ఆదేశించారు. చిత్తూరు, నగరి, పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు జి.చిన్నయ్య, వెంకట రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వ్యవసాయశాఖ జెడి మురళికష్ణ, గహనిర్మాణ సంస్థ పిడి.పద్మనాభం, బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి.డాక్టర్ రాజ్యలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వరన్, అమరేంద్ర బాబు, రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

పల్లెల్లో పహారా..!

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజా'దృష్టి'

కౌంటింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన జిల్లా ప్రజల్లో నెలకొంది. గెలుపోటముల కథ పక్కన పెడితే. ఆకతాయిల అల్లర్లు, మందుబాబుల వీరంగం. రౌడీయుజం, దాడులు, ప్రతిదాడులు, పెట్రోల్ బాంబులు, వాహనాలు దగ్ధం, మీడియా, పోలీసులపైనే దాడులు. ఇవి గడిచిన రోజుల్లో జరిగిన ఘటనలు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భారీ ఏర్పాటు చేశారు. పల్లె పల్లెలో పహారా ఏర్పాటు చేశారు. ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చేందుకు చేసిన మార్చ్‌ఫ్లాగ్ ద్వారా ధైర్యం భరోసా కల్పించే ప్రయత్నం చేసిన్నా, జిల్లా వాసులు భయం గుప్పిట్లో బతుకుతుండడం గమనార్హం. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో పుంగనూరు, కుప్పం, తిరుపతి జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గాల్లో గొడవలు జరిగే అవకాశం ఉందన్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

తిరుపతి జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహించారు. విమర్శలకు ప్రతివిమర్శలు ఘాటుగానే చేశారు. వ్యూహాలు, ఎత్తులకు పై ఎత్తులు, డబ్బుల పంపిణీ, ప్రలోబాల పరం. బుజ్జగింపులు, బెదిరించడం. విమర్శలు ఇవ్వన్ని ప్రచార పర్వంలో గట్టాలు. కానీ జిల్లా వ్యాప్తంగా మే 13వ తేదిన పోలింగ్ జరిగింది. అంతా బాగానే సాగింది. పోలింగ్ రోజు రాత్రి చంద్రగిరి నియోజకవర్గంలో, పోలింగ్ మరుసటి రోజు తిరుపతి కేంద్రంగా జరిగిన గొడవులు ప్రజల్ని భయోందళనలోకి నెట్టేశాయి. సాక్షాత్తు దేశంలోనే ఏకైక మహిళా విశ్వవిద్యాలయంగా పేరుగడించిన శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనం ఎదుటే జరిగిన ఘటనలు శోచనీయం. మారణాయుధాలతో, బీరుబాటిళ్లతో, బ్యాట్లు, స్టిక్‌లు, రాళ్లు, సుత్తులు, సమ్మెట్లు, రాడ్లుతో విరుచుకుపడి సుమారు 6 గంటల పాటు భీభత్సం సృష్టించారు. వీటన్నింటికి రాజకీయ గొడవలే కారణం. పోలీసుల ఉదాసీనత మరో కారణం. ఆఖరికి మీడియాపై, పోలీసులపై కూడా దాడులు తప్పలేదు. రెండు రోజుల పాటు జిల్లాలో జరిగిన ఘటనలకు బాధ్యతులను చేస్తూ ఒక ఎస్‌పి, ఇద్దరు డిఎస్‌పిలు, నలుగురు సిఐలు, ముగ్గురు ఎస్ఐలను బదిలీ చేశారు. శాఖపరమైన విచారణకు ఆదేశించారు. సాక్షాత్తు కేంద్ర ఎన్నికల సంఘంమే స్వయంగా స్పందించి, తిరుపతి ఎస్‌పిగా కేంద్ర సర్వీసుల్లో ఉన్న వ్యక్తిని నియమించడం గమనార్హం. కొత్త ఎస్‌పి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కౌంటింగ్ ప్రశాంతంగా జరిపించాలనే లక్ష్యంతో భారీ బందోబస్తుకే ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు, పల్లె పల్లెల్లో, వాడ వాడన మార్చ్‌ఫ్లాగ్ పేరుతో సాయుధ బాలగాలు, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం జిల్లా వ్యాప్తంగా కవాతు నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదనే దైర్యాన్ని ఇచ్చేందుకు కృషి చేశారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రమైన శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్‌పియే స్వయంగా అర్ధరాత్రి, మిట్టమధ్యాహ్నం అని తేడా లేకుండా ఎపుడు పడితే అప్పుడు ఆకస్మిక తనిఖీల పేరుతో పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. నాలుగు ప్రత్యేక బృందాలతో కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత, నగరంలో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు మరో బృందాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతిలో 144 సెక్షన్, పోలీసు యాక్ట్ 30 అమల్లో ఉంటుంది. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రత్యేకించి పటిష్ట భద్రత ఏర్పాటు చేవారు.కౌంటింగ్ కేంద్రాన్ని నో ఫ్లయ్యింగ్ జోన్, రెడ్ జోన్‌గా ఇప్పటికే ప్రకటించారు. పోలీసుల హడావిడి, ముందస్తు ఏర్పాట్లను గమనిస్తున్న జిల్లా వాసులు భద్రత మాట దేవుడెరుగు, ఇంత హడావిడి చేస్తున్నారంటే ఆ రోజు పరిస్థితి ఎలా ఉంటుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఏదేమైనా ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతవరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాఫీగా సాగాలని, గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రజానీకం కోరుకుంటోంది.



పౌష్టికాహారాన్ని అందించేందుకే శిక్షణ.. : ఎంఈవో

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్ పౌష్టికాహారాన్ని అందించేందుకే మధ్యాహ్న భోజన నిర్వహణకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహకులకు శిక్షణ, వంటల పోటీల కార్యక్రమం ఎంఈఓ 2 రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోవు విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్య అభ్యసిస్తున్న బాలబాలికలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఈ శిక్షణ ప్రారంభించి అందులో నైపుణ్యం పొందిన వారితో వంటల పోటీల కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని పిడివి కండ్రిగ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, తుంబ కుప్పం ఉన్నత పాఠశాల రెండవ స్థానం, తగ్గువారిపల్లి ప్రాథమిక పాఠశాల మూడో స్థానం సాధించిందని, గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేపట్టి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం పౌష్టికాహారాన్ని రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. రిసోర్స్ పర్సన్ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్, పాఠశాల జాయింట్ సెక్రటరీలు, ధనంజయరాజు, జగదీశ్, లక్ష్మీపతి, ఉమా, శివరంజని, మోహన్ రెడ్డి, కమలపతి, సభానా భాను, ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భోజన నిర్వాహకులు చేసిన భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఈవో

సిఎంఆర్ ఫ్యాక్టరీ నిర్లక్ష్యం

గ్యాస్ లీకై 30 మందికి తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి - ఏర్పేడు (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం రాజులపాలెం టోల్‌గేట్ పక్కన నిర్మించిన సిఎంఆర్ ఈకో అల్యూమినియం ఫ్యాక్టరీలో శనివారం సాయంత్రం గ్యాస్ లీకై 30 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 25 మంది మహిళలే కావడం గమనార్హం. వీరిని హుటాహుటిన రేణిగుంట బాలాజీ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అంత పెద్ద ఫ్యాక్టరీలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ ఘటన జరిగిందని 'స్థానికులు' మండిపడుతున్నారు. స్థానికంగా నిరుద్యోగులు ఎంత మంది ఉన్నా ఈ ఫ్యాక్టరీలో 'నాన్ లోకల్'వారిని నియమించుకుని ఇష్టానుసారం ఫ్యాక్టరీ యాజమాన్యం వ్యవహరిస్తుందన్న విమర్శలూ లేకపోలేదు. ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

సిఎంఆర్ ఈకో అల్యూమినియం కర్మాగారంలో అల్యూమినియం అల్లోయ్ ప్రైమరీ మెటీరియల్ తయారవుతుంది. స్రాప్ మెటీరియల్ కరిగించుటకు ప్రథమంగా వేస్ట్ ఆయిల్‌ను వాడతారు. ఈ ఆయిల్‌ను మొదటగా మండించుటకు ప్రైమరీగా గ్యాస్‌ను ఉపయోగిస్తారు. అయితే గ్యాస్ వాడకం పరిమితుల్లో ఉంటుంది. గ్యాస్ లీకేజి అధికంగా ఉండటం వల్ల ఒక్కసారిగా వేస్ట్ ఆయిల్ అత్యధికంగా ఫర్నిస్‌లో మండటంతో అధిక మంటలు ఏర్పడి ఎక్కువగా పీల్చుకోవడం వల్ల 30 మంది అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం వీరిని రేణిగుంటలోని బాలాజీ ఆస్పత్రికి తరలించి శ్వాస సంబంధిత సమస్య ఉండడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేసేవారంతా ఎక్కువమంది 'నాన్ లోకల్' కావడం గమనార్హం.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

బాధితులను పరామర్శించిన మద్దిల గురుమూర్తి

రేణిగుంట బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తాజా మాజీ ఎంపి మద్దిల గురుమూర్తి పరామర్శించి ధైర్యం చెప్పారు. అత్యుత్తమ చికిత్స అందించాలని యాజమాన్యాన్ని కోరారు. అనంతరం సిఎంఆర్ కర్మాగారం ప్రతినిధులతో మాట్లాడి ప్రమాదం ఏ విధంగా జరిగిందో తెలుసుకున్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

బాధితులకు న్యాయం చేయాలి : రంగయ్య, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు

రైతుసంఘం జిల్లా నాయకులు రంగయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనను ఖండించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించి, న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు.

తాగునీటి ట్యాంకుల క్లీనింగ్

ప్రజాశక్తి- సోమల: మండలంలోని ఆవులపల్లె పంచాయతీలోని ఎనిమిది ఓవర్ హెడ్ ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రపరిచినట్టు పంచాయతీ కార్యదర్శి మణికుమార్ తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రం చేయడం జరుగుతుందని ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్‌ను ఈవో ఆర్‌డి లక్ష్మీదేవి పరిశీలించి సంతప్తి వ్యక్తం చేసినట్టు తెలిపారు. ప్రజలు కూడా తమ ఇంటికి సరఫరా అయ్యే తాగునీటి కొళాయిల వద్ద పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకొని స్వచ్ఛమైన తాగునీరు పొందే విధంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

కాజీపేట దారి అడ్డగింత

పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారం



దారి లేక అక్కడే ఆగిన గ్రామస్తులు, దారికి అడ్డుగా రాళ్లు..

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కాజీపేట గ్రామసమీపాన గల దారిని పెద్ద చల్లారగుంట చెందిన జి.సుబ్రహ్మణ్యం తన పట్టా భూములో దారి లేదని దౌర్జన్యంగా జెసిపి సహాయంతో పెద్దపెద్ద రాళ్లు దారికి అడ్డువేసి చుట్టుపక్కల గ్రామాలకు దారిని అడ్డగించారు. దీనిపై కాజీపేట గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని దారిపై అడ్డంగా వేసిన రాళ్ళను తొలగించి దారి సమస్య తాత్కాలికంగా పరిష్కరించారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి దారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్విమ్స్‌లో సిఎంఇ విజయవంతం




తిరుపతి సిటీ : స్విమ్స్ పాథాలజీ, సర్జికల్, మెడికల్ అండ్ రేడియేషన్ ఆంకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సిఎంఇ విజయవంతమయ్యింది. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియంలో నిరంతర వైద్య విద్య కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్‌బిట్ల, పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ రుక్మాంగద, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్ర, రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ సుబ్రమణ్యన్, డాక్టర్ ప్రాణబంద్ దాస్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శ్రీవారి సేవలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శనివారం ఉదయం సుప్రభాత సేవలో పాల్గొని స్వామి వారి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



ప్రజాశక్తి -తిరుమల

చెన్నైకి చెందిన కిరోరిమల్ కాశీరామ్ మార్కెటింగ్ అండ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయం ముందు సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఈ మేరకు చెక్కును అందజేశారు.

చేపల మార్కెట్ దగ్ధం

రూ.7 లక్షల నష్టం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో ఉన్న తాత్కాలిక చేపల మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 7 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. చేపల మార్కెట్లోని ఒక దుకాణంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడిన కారణంగా మంటలు చెలరేగి సుమారు నాలుగు షాపులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దుకాణాల్లోని ఎండు చేపలు, పచ్చి చేపలు అగ్నిలో కాలిపోవడంతో సుమారు ఏడు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు .

పాలిటెక్నిక్ కోర్స్‌లకు దరఖాస్తులు

ప్రజాశక్తి -సదుం

మండలంలోని శ్రీవినాయక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అగ్రికల్చర్ రెండు సంవత్సరాల డిప్లొమా కోర్స్ కొరకు, మూడు సంవత్సరాల అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్స్ కొరకు ఈ సంవత్సరం 10వ తరగతి పాస్ అయిన బాలురు, బాలికలు నుండీ ధరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, ఛైర్మన్ రమణా రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకోదలచిన విద్యార్థులు 95733 99042, 83747 56869 నెంబర్లకు ఫోన్‌చేసి వివరాలు అడిగి తెలుసుకొని ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

మండలంలోని కమ్మనపల్లి ఆదర్శపాఠశాల (ఏపీ మోడల్ స్కూల్)లో 7, 8,9 తరగతులకు సంబంధించి మిగిలిన సీట్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు అని స్కూల్ ప్రిన్సిపల్ అనిత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కూల్ సీట్ కొరకు విద్యార్థులు తల్లిదండ్రులతో వచ్చి స్కూల్‌లో కలవాలని, చిన్నపాటి పరీక్ష ఉంటుందని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్టల్ సీట్లు ఇప్పటికే పూర్తి అయినందున వసతి సౌకర్యం అవసరం లేని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు చేరేందుకు ఆన్‌లన్ దరఖాస్తు చేసుకోకపోయినా పాఠశాలలో నేరు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్

బంగారుపాళ్య మండలంలో శనివారం ఇంటి వద్దకే సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం జూన్ 1వ తేదీ నిర్వహించినట్లు ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. మండలంలోని వికలాంగులు, వృద్ధులు, ఒంటి మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్నవారికి బ్యాంకుల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.



కల్పవృక్ష వాహనంపై వేణుగోపాలుడు



ప్రజాశక్తి- కార్వేటినగరం: వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన శనివారం ఉదయం శ్రీ వేణుగోపాలుడు కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం మిచ్చారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి శద్ధి, తోమాల, పంచాంగశ్రవణం నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు కల్పవక్ష వాహనాన్ని ఆదిరోహించి పురవీధుల్లో విహరిస్తూ, భక్తులచే కర్పూర హారతులను అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, నారికేళ జలాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలతో రెండవ గంట నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేశారు.

కళ్యాణోత్సవం బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం వేణుగోపాలస్వామి ఆలయంలో ఉభయనాంచారుల సమేత శ్రీవేణుగోపాలునికి నిర్వహించిన కళ్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. 5 నుంచి 6.30 గంటల వరకు ఆర్జిత కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని తీర్థప్రసాదలతో పాటు వస్త్రబహుమానం అందుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితుల వేదమంత్రాల నడుమ ఉభయనాంచారుల శిరస్సులపై ముత్యాల తలంబ్రాలు పోసి అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. హాజరైన భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో అన్నధానం ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ఆవరణంలోని అలంకరణ మండపంలో ఉభయదేవేరులతో పాటు శ్రీవేణుగోపాలుడుని పట్టు వస్త్ర సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించడంతో స్వామి వారు సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో విహరించారు. చిన్నారుల కోలాటాలు, మహిళల చెక్కభజనల మధ్య అత్యంత వైభవంగా ఊరేగారు. రాత్రి పదిగంటలకు వేదపండితులు ఏకాంత సేవలో స్వామివారిని పవళింపజేశారు. డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోముశేఖర్, ఆలయాధికారి సురేష్‌కుమార్, షరాబ్ బాబుసురేష్, కంకణభట్టార్యులు నారాయణం దాశరథి, తరుణ్కుమార్,అలంకార పండితులు, టీటీడీ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు,


నేడు వైభవంగా గరుడోత్సవం

శ్రీవేణుగోపాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అయిదవ రోజు ఆదివారం గరుడాళ్వార్పై రాత్రి తొమ్మిది గంటలకు నగర వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించనున్నట్లు ఆలయాధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఉదయం స్వామివారు మోహినీ అవతారంలో పల్లకి సేవలో దర్శనం ఇవ్వనున్నారు.

మలేరియా నివారణ మాసోత్సవం

ప్రజాశక్తి -సదుం: ఈనెల 1 నుంచీ 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవం నిర్వహిస్తున్నామని చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గిరీషా తెలిపారు. శనివారం మలేరియా నివారణ మాసోత్సవంపై వైద్యసిబ్బందితో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా దోమలు వద్ధి చెందకుండా నివాసప్రాంతాలలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహనా కల్పించారు. దోమ కాటు వలన ప్రజలకు మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఈసందర్భంగా ప్రజలకు ముందస్తు అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రషీద్, పబ్లిక్ హెల్త్‌నర్స్ జానకి, ఆరోగ్య కార్యకర్త సత్తాజ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పెద్దపంజాణిలో..



వికోటలో..

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: మండలంలోని సింధూ రాజపురం గ్రామంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ బాలాజీ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సాంస్కతిక కార్యక్రమాలు సుందరకాండ పారాయణం, కోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. రమేష్ నాయుడు, కేశవ నాయుడు, భాస్కర్ నాయుడు, మాధవ నాయుడు, హేమాద్రి యాదవ్ పాల్గొన్నారు.

సదుం: హనుమాన్ జయంతిని మండల పరిధిలోని సదుం గార్గేయ నదీ ఒడ్డున వున్న ఆంజనేయ స్వామి గుడితోపాటు పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని నెల్లిపట్ల గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం జీర్ణోదారుణ అనంతరం శనివారం హనుమజయంతి సందర్భంగా కుంభాభిషేకం జరిగింది. అర్చకులు రూపేష్, మురళీకష్ణ చార్యులు బందం కలశస్థాపన, పుణ్యాహవాచనం, హోమాలు అనంతరం విశేష అభిషేకాలు జరిపి సుగంధ పుష్పాలతో అలంకరించి మంగళ హారతులు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వి కోట: హనుమాన్ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రమైన వీకోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా పాలకమండలి సభ్యులు అలంకరించారు. స్వామివారికి అర్చకులు విశేష పూజలు అభిషేకాలు చేసి భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలు అంద జేశారు. ఎస్.బండపల్లి గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు విచ్చేసి స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోమల: హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లాలోనే అతి పెద్దదైన అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని బత్తులూరి వాసుదేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని ఆంజనేయ స్వామి వద్ద, ఆవులపల్లి పంచాయతీ దేవలకుప్పం వద్ద ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి అభిషేకాలను నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు.

వెదురుకుప్పం: మండలంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం రామచంద్రాపురం మండలం బాధూరు పంచాయతీ, మూలసపార్లు సమీపంలో ఉన్న ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. పచ్చికాపల్లం ప్రారంభంలో బైక్ ర్యాలీకి పర్మిషన్ లేదంటూ ఎస్సై శేషగిరిరావు తమ సిబ్బందితో కలిసి అడ్డుకున్నాడు. ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ర్యాలీలకు అనుమతి లేదని తెలిపారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతినీ పురస్కరించుకుని హనుమాన్ జయంతోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు ఉచిత తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పెద్దపంజాణి: ఆంజనేయస్వామి అసమానభక్తికి నిర్వచనం అని మాజీ మంత్రివర్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం కెళవాతి గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని గ్రామస్తులతో కలసి పూజలు నిర్వహించారు.

చంద్రగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి

2,540మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



ప్రజాశక్తి - తిరుపతి సిటి

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడమే పోలీసుల లక్ష్యమని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో సమావేశమై, సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అంతే తీవ్రమైన ప్రతి చర్యలు పోలీస్ శాఖ నుండి ఉంటాయని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రానికి వచ్చే ఏజెంట్లు, అభ్యర్థులు ఆర్ ఓ ఇచ్చిన ఐడి కార్డు, ఏదైనా ఒక అడ్రస్ ప్రూఫ్ ఉన్న ఐడి కార్డు మాత్రమే తీసుకుని రావాలన్నారుర. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా యాక్సెస్ కంట్రోల్ వద్ద తనిఖీ చేసిన తర్వాతనే సంబంధిత గేట్ల ద్వారా మహిళా యూనివర్సిటీ లోపలికి అనుమతిస్తామన్నారు. ఎవరూ పెన్నులు, హిడెన్ కెమెరాలు, వాటర్ బాటిళ్లు, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ వంటివి తమ వెంట తీసుకుని రాకూడదు. ఒకవేళ ఎవరైనా తీసుకుని వస్తే యాక్సెస్ కంట్రోల్ వద్దనే వారిని నిలువరించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు. శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడే అవకాశం ఉన్నందున 1వ తేది మధ్యాహ్నం నుంచి జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు, మొబైల్ పార్టీలు, మాబ్ కంట్రోల్ టీంలు, అరెస్టు టీంలు, స్ట్రైకింగ్ ఫోర్సు, క్విక్ రెస్పాన్స్ టీంలు వంటివి అన్ని రకాల బందాలు సన్నద్ధమై విధులలో ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ కు సంబంధించి ఎవరు కానీ బాణసంచా కాల్చడం, వేడుకలు చేసుకోవడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషిద్ధం. ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే అంతే తీవ్రమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గం పై ప్రత్యేక దష్టి సారించి శాంతి భద్రతల పరిరక్షణకు ఒక అదనపు ఎస్పి స్థాయి అధికారిని నియమించి, ప్రతి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పహారా కాస్తున్నాం.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, స్పెషల్ ఆఫీసర్ ఎస్ పి సరిత, అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, రాజేంద్ర, విమల కుమారి, శివరామిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చంద్రగిరి సబ్ డివిజన్, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిది లో రఘునాథ్ రిసార్ట్స్, తుమ్మలగుంట తదితర ప్రాంతాలలో ఎస్సై నాగేంద్ర ఆధ్వర్యంలో శనివారం ఉదయం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.

స్థానికులతో సమావేశమై జూన్ 4 వ తేదీ వరకు ఎలక్షన్ కోడ్ తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ, పోలీస్ వారికి సహకరించాలని కోరారు. చంద్రగిరి సిఐ రామయ్య ఆధ్వర్యంలో అగిగలవారిపల్లి, పనపాకం, కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల గ్రామాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై అవగాహన ఉండాలి : జేసీ

ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా.. పక్కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ హెచ్ఎం ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రంలో హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా అన్ని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల ఎ ఆర్ ఓ లు, అడిషనల్ ఎ ఆర్ ఓ లకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఓట్ల లెక్కింపు పై శిక్షణ ఇస్తూ పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ 8 గంటలకు లెక్కింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని, పోస్టల్ బ్యాలెట్స్ 25 ఓట్లు చొప్పున కట్టలు కట్టాలని, ప్రతి టేబుల్ కు 500 ఓట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు రౌండ్ వారీ ఫలితాలు మీడియా సెంటర్ కు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితిసింగ్, తిరుపతి శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు రిటర్నింగ్ అధికారులు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, చంద్రముని, కిరణ్ కుమార్, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సుశీల దేవి, నియోజకవర్గ ఆర్వోలు, అడిషనల్ ఆర్వోలు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

అటెండర్‌ను గాయపరిచిన సీనియర్ అసిస్టెంట్

ప్రజాశక్తి-పెద్దపంజాణి

ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న వెంకటరమణను ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజేంద్ర దాడి చేసి గాయపరిచిన సంఘటన శనివారం కార్యాలయంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అటెండర్ వెంకటరమణ విధులు నిర్వహిస్తుండగా సాయంత్రం చెత్తసేకరణ బుట్టలు లోడ్ లారీ వచ్చి కార్యాలయం వద్ద ఆగింది. ఆ బుట్టలు లారీ నుండి దించడానికి లారీ వెనకకు వస్తుండగా దిమ్మె తగలడంతో వెంకటరమణ అక్కడకు వచ్చి లారీ డ్రైవర్‌ను నెమ్మదిగా రావాలని సూచించారు. ఇంతలో సీనియర్ సహాయకుడు రాజేంద్ర వచ్చి వెంకట రమణను దుర్భాషలాడి అతనిపై దాడిచేశాడు. వెంకటరమణ ముఖంపై రక్తగాయం కావడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు



సంఘటనా స్థలం వద్ద ఉదయ్ కుమార్ మృతదేహం

విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతుండగా గుర్తు తెలీని వాహనం ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన శనివారం మండలంలోని సుందర్ రాజపురం వద్ద చోటు చేసుకుంది. సిఐ శంకర్ తెలిపిన వివరాల మేరకు గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి పంచాయతీ సర్విరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కుమారుడు ఉదయ్ కుమార్ రెడ్డి (26) జూనియర్ లైన్మెన్‌గా తాళంబేడు సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఉదయ్ కుమార్ భార్య సుష్మ కూతురుతో కలిసి చిత్తూరులోని మైదా ఫ్యాక్టరీ సమీపంలో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి తాళంబెడు గ్రామంలో కరెంటు లేదని గ్రామస్తులు ఫోన్ చేయగా తాళంబేడుకు వెళ్లి తన విధులు నిర్వర్తించి ఇంటికి తిరిగి వస్తుండగా సుందర్‌రాజపురం వద్ద గుర్తు తెలీని వాహనం ఢీకొని అక్కడికక్కడే మతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడిక చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ శంకర్ తెలిపారు.

పోలీస్ యాక్ట్ అమలు : డీఎస్పీ

ప్రజాశక్తి- శాంతిపురం

శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్పీ విఎన్.మణికంఠ చెందోలు ఆదేశాలు మేరకు కుప్పం పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబందపడిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని కుప్పం డిఎస్పి బి.శ్రీనాథ్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు ఊరేగింపులు నిర్వహించకూడదని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 4 పోలీస్ స్టేషన్‌లు అనగా కుప్పం అర్బన్ పోలీసు స్టేషను, గుడుపల్లి పోలీసు స్టేషను, రాళ్ళబుదుగూరు పోలీసు స్టేషను, రామకుప్పం పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు జరపకూడదన్నారు, అలా జరపాలనుకున్న నేపథ్యంలో ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అందరూ సహకరించాలని డిఎస్పి విజ్ఞప్తి చేశారు.

సోమల: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈనెల 4వ తేదీ ప్రకటించనున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలకు పోలీసు వారు హెచ్చరికలతో కూడిన మైక్ అనౌన్స్మెంట్ను ఆటో ద్వారా చేస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియ రోజు 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉంటుందని ఒకే ప్రాంతంలో నలుగురు ఉండడం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ర్యాలీలు నిర్వహించడం టపాసులు పేల్చడం ఇతరత్రా చర్యలు చేపట్టితే పోలీసు వారి శాఖపరమైన చర్యలకు గురి అవుతారనిఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. ఎన్నికల ఫలితాల రోజు తర్వాతి రోజు వరకు నిబంధనలను పాటించాలని ఎస్ఐ తెలిపారు.

వి కోట: మండలపరిధిలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు పోలీస్ శాఖకు అన్ని రాజకీయ నాయకులు ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ లింగప్ప కోరారు. ఈనెల నాలుగో తేదీ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి ఘర్షణలకు తావు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షించాలని పిలుపునిచ్చారు. సిఐ మాట్లాడుతూ జిల్లాలో 144 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న కారణంగా ప్రజలు గుంపులుగా గుమి కూడారాదని ఎటువంటి ర్యాలీలు విజయోత్సవాలు నిర్వహించకూడదని వారు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈనెల ఒకటి నుండి అమల్లోకి వచ్చిన నూతన ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వాహనాలను నడపాలని వారు సూచించారు.

వడదెబ్బకు కూలి మృతి

ప్రజాశక్తి - కేవిబి పురం

కేవిబి పురం మండలంలోని కోటమంగాపురం గ్రామానికి చెందిన మెరుల చంద్రయ్య(57) కూలి పనులు చేస్తుండగా మూడు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో శనివారం కళ్ళు తిరిగి కిందపడిపోయాడు. వెంటనే స్థానికుల సహాయంతో హాస్పిటల్‌కి తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో మతి చెందాడు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చంద్రయ్య కూలి పనికి వెళ్లి తన భార్య పిల్లలను పోషించేవాడని, ఆయన చనిపోవడంతో భార్య జయలక్ష్మి (50), కూతురు జయశ్రీ (22) వీధినపడ్డారని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోండి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

రబీలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న హేమ సింధు మోడ్రన్ రైస్ మిల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి ఆర్డిఓ రవి శంకర్ రెడ్డి డీఎస్పీ ఉమామహేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన లోకేష్ యాదవ్ అనే ఓ వడ్ల వ్యాపారి ఈనెల 29న హేమ సింధు మోడ్రన్ రైస్ మిల్లు యాజమాన్యం తన ద్వారా రైతులకు రావాల్సిన రూ.5 లక్షల పెండింగ్ బిల్లులను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందంటూ ఆర్డిఓ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్డీవో వెంటనే మిల్లు యాజమాన్యంపై చర్యలు చేపట్టి బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని శుక్రవారం ఆదేశించారు. న్యాయం జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటర్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- డెస్క్: నారాయణవనం మండల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలమంగళం జూన్ 1 నుంచి హైస్కూల్ ప్లస్ గా అప్గ్రేడ్ అయింది. గ్రామ సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఇంటర్ తరగతుల ప్రారంభమయ్యాయి. మండలంలో రెండవ హైస్కూల్ ప్లస్ కోఎడ్యుకేషన్ కాలేజీగా పాలమంగళం పాఠశాల ఏర్పాటయ్యింది. ఎంపీసీ, సిఈసి గ్రూపులు న్నాయని, ఒక్కో గ్రూపులో 40 మంది చొప్పున చేరవచ్చని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు బృందాలుగా పలు గ్రామాలలో కాలేజీ గురించి ప్రచారం చేస్తున్నారు. తమ పిల్లలకు గ్రామంలోనే కాలేజీ ఏర్పాటు తల్లితండ్రులకు ఎంతో ఆనందం కలగచేసినట్లుగా పలువురు అభిప్రాయపడ్డారు. జూన్ 1 న జరిగిన అడ్మిషన్స్ ప్రచారంలో రాజారెడ్డి, కళ్యాణి, మనోహరి, సుబ్బరాజు, ధనంజయులు, చిరంజీవి, ప్రసాద్, నాగేంద్ర పాల్గొన్నారు.